# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 354 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 12-2 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.






బాలాజీ సింగ్ జన్మదినం సందర్భంగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూ

# కల్వకుర్తి అభివృద్దే నా లక్ష్యం

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నా రాజకీయ ప్రయాణం

- నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్తా
- ప్రజలు పార్టీ అవకాశం కల్పిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- ఒక సామాజిక వర్గం వారు తనని వ్యతిరేకిస్తున్నారు అనే వార్తలను ఖండించిన బాలాజీ సింగ్


హైదరాబాద్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
: "నేను రాజకీయాల్లో పదవుల కోసం రాలేదు. కానీ, ప్రజలకు సేవ చేయాలనే నిస్వార్థ సంకల్పంతో ముందుకు సాగుతున్నాను" అని ప్రముఖ నేత బాలాజీ సింగ్ స్పష్టం చేశారు. 17 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తనను పదవులు ఆశించి పనిచేసిన వ్యక్తిగా ఎవరూ చూడలేరని, కానీ ప్రజాసేవలో మాత్రం ఎప్పుడూ ముందుండానని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబంతో ప్రగాఢ అనుబంధం ఉండేదని, ఉద్యమ విజయంతో ఏర్పడిన టీఆర్ఎస్ తొలి ప్రభుత్వంలో ఆశలు నిలబెట్టుకోగలిగామని బాలాజీ సింగ్ గుర్తు చేశారు. అయితే, రెండోసారి టీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తర్వాత పాలన పూర్తిగా కుటుంబ పాలనగా మారిపోయిందని, వ్యక్తిగతంగా పార్టీ కోసం కృషి చేసిన వారికి ప్రాధాన్యత లేకుండా పోయిందని తెలిపారు.

**కల్వకుర్తి ఎమ్మెల్యేగా బాలాజీ సింగ్? - కేసీఆర్ హామీ విస్మరణ**

తెలంగాణ ఉద్యమం అనంతరం 2014 ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా 80,000 - 90,000 మెజారిటీతో గెలుస్తారని తానే స్వయంగా అనేక బహిరంగ సభల్లో కేసీఆర్ ప్రకటించిన







## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్)
- మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను

-మిగతా 2 లో



## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,
రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో

-మిగతా 2 లో

# లోపాలున్నాయి సరిచేయండి



## సీఎం రేవంత్ తో మందకృష్ణ భేటీ

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇద్దరి మధ్య చర్చ
- జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్ నివేదికపై అభ్యంతరాలు
- ఆ లోపాలను సవరించాలని మంద కృష్ణ సూచన
- అధికారులతో చర్చిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్
- వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం చేస్తామని భరోసా

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు

-మిగతా 2 లో



## కులగణనలో పాల్గొనని వారు బీసీలపై ప్రేమనా..?

- ముందు కులగణనలో పాల్గొనండి
- బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా..
- బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)
బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం

-మిగతా 2 లో



## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

హైదరాబాద్,
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి.

-మిగతా 2 లో

# కల్వకుర్తి అభివృద్ధే నా లక్ష్యం





(మొదటి తరువాయి)

విషయం తెలిసిందే. అంతేకాకుండా, "జిల్లాలో మొట్టమొదటి ఎమ్మెల్యే టికెట్ బాలాజీ సింగ్‌కే" అని కేసీఆర్ ప్రకటించినప్పటికీ, ఎన్నికల సమీపంలో ఈ హామీని అమలు చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే హోదాలో టిడిపి నుంచి టీఆర్ఎస్‌లో చేరిన జైపాల్ యాదవ్‌కి టికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పి, కేసీఆర్ బాలాజీ సింగ్‌ను బుజ్జగించారని ఆయన తెలిపారు. అప్పటి పరిస్థితుల్లో పార్టీ ప్రయోజనాల కోసం తాను అంగీకరించినప్పటికీ, తర్వాత తానే తపించి డబ్బులు ఇచ్చి టికెట్ పొందాడనే దుష్ప్రచారం మొదలైంది అని బాలాజీ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తట్టుకోలేక తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఫలితంగా జైపాల్ యాదవ్ ఐదో స్థానానికి పరిమితమయ్యారని గుర్తుచేశారు.

**కేసీఆర్ మాట తప్పినా – పార్టీ బలోపేతమే లక్ష్యంగా బాలాజీ తిరిగి టీఆర్ఎస్‌లో**

2014 ఎన్నికల్లో విజయం సాధించిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత, సింగపూర్ పర్యటనలో బాలాజీ సింగ్‌ను ప్రత్యేకంగా పిలిపించి, ప్రభుత్వం, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కేసీఆర్ నమ్మకంతో తాను మళ్లీ టీఆర్ఎస్‌లో చేరారని, 2014 నుంచి 2018 వరకు 'బాలాజీ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

**కల్వకుర్తి ఆర్డీవో డివిజన్ సాధన – ప్రభుత్వాన్ని సైతం కదిలించిన ఉద్యమం**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జిల్లాల పునర్విభజనలో కల్వకుర్తికి అన్యాయం జరిగిందని, ఆర్డీవో డివిజన్ ఏర్పాటు చేయకుండా నాటి పాలకులు మొండి చేయి చూపారని బాలాజీ సింగ్ విమర్శించారు.

"ఈ అన్యాయాన్ని సరిచేయడానికి అఖిలపక్ష ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశాం" అని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే క్రమంలో రెండు రోజుల్లో ఆర్డీవో డివిజన్ ప్రకటించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అల్టిమేటం ఇచ్చిన విషయం తెలిసిందే.

దీంతో నాయిని నర్సింహారెడ్డి కమిటీకి సమస్యను వివరించాల్సిందిగా కేసీఆర్ హైకమాండ్ నుంచి ఆదేశాలు రావడంతో, కమిటీ సమావేశం అనంతరం కల్వకుర్తికి ఆర్డీవో డివిజన్ అధికారికంగా ప్రకటించబడింది.

**కల్వకుర్తి అభివృద్ధికి కేటీఆర్ ద్వారా ప్రత్యేక నిధులు**

కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయించడానికి కేటీఆర్‌ను ఒప్పించానని బాలాజీ సింగ్ తెలిపారు. అయితే, 2018 ఎన్నికల సమయంలో పార్టీకి న్యాయంగా అవకాశం వస్తుందని భావించినప్పటికీ, మళ్లీ జైపాల్ యాదవ్‌కే టికెట్ కేటాయించారని, తనకు మాత్రం జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చారని అన్నారు.

**జడ్పీ వైస్ చైర్మన్‌గా ప్రజా సేవ**

జడ్పీ చైర్మన్ హామీ ఇచ్చినప్పటికీ, రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో తనకు జడ్పీ వైస్ చైర్మన్ పదవి కేటాయించారని, అయితే జైపాల్ యాదవ్ అడుగడుగునా అడ్డుపడుతూ తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించాడని ఆరోపించారు.

చారకొండ మండలానికి మారవలసిన పరిస్థితి ఏర్పడినా, అక్కడ 68% ఓట్లతో గెలవడం తనకు ప్రజల మద్దతు ఎంత ఉందో చెబుతోందని పేర్కొన్నారు. జడ్పీ వైస్ చైర్మన్‌గా నిధుల సాధనలో ముఖ్యపాత్ర పోషించానని, ఈ కాలంలో తనపై అనేక కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు.

**టీఆర్ఎస్ నుండి బయటకు వచ్చి – కాంగ్రెస్‌లో చేరిక**

ప్రభుత్వ వైఖరితో విసుగు చెంది, నియంతృత్వ పాలనను అంగీకరించలేక టీఆర్ఎస్‌కు రాజీనామా చేశానని, అనంతరం రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టారని, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి తనదైన పాత్ర పోషించానని వివరించారు.

**"రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది"**

కేసీఆర్ తన అహంకారంతో టీఆర్ఎస్‌ను నాశనం చేసుకున్నాడని, తాజా పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడం టీఆర్ఎస్‌కు ప్రజలిచ్చిన తీర్పని వ్యాఖ్యానించారు.

ప్రస్తుత ప్రభుత్వం కల్వకుర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, హైదరాబాద్ %–% శ్రీశైలం రహదారి విస్తరణ, ట్రామా కేర్ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వంటి ప్రాజెక్టులు త్వరలో అమలవుతాయని తెలిపారు.

**కేసీఆర్ పాలనలో అధికారం మితిమీరినదే – ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది**

కేసీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యక్తులకు విలువ, పార్టీకి పట్టుదల, పాలనలో నిష్పక్షపాతం కనిపించినా, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని బాలాజీ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. "కుటుంబ పాలన పెరిగిపోయింది. పార్టీ కోసం అసలైన కష్టపడ్డ వారికి కాకుండా, కొత్తగా వచ్చిన వారికి పదవులు కట్టబెట్టారు" అని చెప్పారు.

టీఆర్ఎస్ కుటుంబ రాజకీయం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మారిందని, ప్రభుత్వ పరిపాలన "నేనే రాజును %–% నేనే నియంత" అనే రీతిలో సాగిందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా ప్రతినిధులను తొక్కిపెడుతూ, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి వచ్చినప్పుడు తాను తట్టుకోలేక పార్టీ మారాల్సి వచ్చిందని తెలిపారు.

విద్యా వ్యవస్థను పూర్తిగా పక్కనపెట్టి, బీసీ గురుకులాల పరిస్థితిని అధ్వాన్నంగా మార్చేశారని విమర్శించారు.బీసీ గురుకులాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు వరండాల్లో పడుకోవడం కలకలం రేపినా, ప్రభుత్వ తీరులో మార్పు రాలేదు" అని బాలాజీ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను మైనారిటీ, బీసీ విద్యార్థుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన తరువాత, ప్రభుత్వ ప్రతినిధులు గురుకులాలను సందర్శించరాదని జీవో జారీ చేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యగా భావించాలన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక –కల్వకుర్తి అభివృద్ధే లక్ష్యం**

ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి నేతపై ఉందని భావించి, తెలంగాణ భవిష్యత్తును రక్షించేందుకు, అభివృద్ధిని కొనసాగించేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బాలాజీ సింగ్ వివరించారు.

'తెలంగాణ అభివృద్ధి కోసం నిజమైన నాయకత్వం అవసరం. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరాను" అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కల్వకుర్తికి నిధులు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు.

కల్వకుర్తి అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక

'ఎమ్మెల్యే కావాలనే ఆశ లేదు. కానీ, కల్వకుర్తి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తాను" అని బాలాజీ సింగ్ పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో కల్వకుర్తికి సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు:

1. విద్యా అభివృద్ధి – ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల పరిస్థితి మెరుగుపరిచే చర్యలు
2. వైద్య సేవలు – పల్లెప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పెంపు
3. మౌలిక సదుపాయాలు – తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల
4. పారిశ్రామిక ప్రగతి – కల్వకుర్తిని పరిశ్రమల కేంద్రంగా మార్చే ప్రణాళిక
5. ఉద్యోగ కల్పన – యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు
6. రహదారి ప్రాజెక్టులు – ఔటర్ రింగ్ రోడ్ నుంచి కల్వకుర్తికి మెట్రో విస్తరణ
7. సామాజిక సంక్షేమం – మద్యం, గంజాయి దుర్వినియోగాన్ని అరికట్టే కఠిన చర్యలు

కేసీఆర్ పాలనలో బీసీలు, మైనారిటీలను విస్మరించారు

కేసీఆర్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని బాలాజీ సింగ్ ఆరోపించారు. "దళిత బంధు పథకాన్ని అసలు దళితులకు కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అందజేయడం సరికాదు" అని పేర్కొన్నారు. రైతుబంధు నిధులను రాళ్లకు, ఫామ్ హౌస్‌లకు మళ్లించడం, బీసీ గురుకులాల పరిస్థితి దారుణంగా ఉండడం, విద్యార్థులు వరండాల్లో పడుకోవడం వంటి పరిస్థితులను తాను స్వయంగా గమనించానని చెప్పారు. ఈ అంశాలను ప్రభుత్వానికి తెలియజేయగానే, బీసీ గురుకులాలను సందర్శించరాదని జీవో జారీ చేయడం అసలు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్టే అని విమర్శించారు.

**కాంగ్రెస్‌లోకి బలమైన నాయకుల చేరిక**

కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు తనతో పాటు 7 మంది జడ్పీటీసీలు, 4 మంది ఎంపీపీలు, 80 మందికి పైగా ప్రముఖ నాయకులు చేరారని బాలాజీ సింగ్ తెలిపారు. "కేవలం నేను మాత్రమే పార్టీ మారలేదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెద్దసంఖ్యలో నాయకులు కాంగ్రెస్‌లో చేరారు" అని పేర్కొన్నారు.

**'గ్రేటర్ కల్వకుర్తి" – రాబోయే రోజుల్లో విప్లవాత్మక మార్పులు**

భవిష్యత్తులో కల్వకుర్తి అభివృద్ధికి మూడు జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉపయోగపడనుందని, కల్వకుర్తి "గ్రేటర్ కల్వకుర్తి మున్సిపల్ కార్పొరేషన్" స్థాయికి ఎదుగుతుందని బాలాజీ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మెట్రో రైల్ విస్తరణ పూర్తయిన తర్వాత కల్వకుర్తి హైదరాబాద్‌కు మరింత చేరువ అవుతుందని, పరిశ్రమలు, బీపీఓలు రావడం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

**రాజకీయ వ్యతిరేకతపై స్పందన**

కొన్ని వర్గాలు తన రాజకీయ ఎదుగుదలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, తనకు ఎవరితో విభేదాలుండవని, ప్రజల మద్దతు మాత్రమే తన బలమని బాలాజీ సింగ్ తెలిపారు. "నాకు ఏ సామాజిక వర్గం వ్యతిరేకంగా లేనే లేదు. ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాను" అని ఆయన స్పష్టం చేశారు.

**"పదవులు వద్దు – ప్రజా సేవే ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాను" – బాలాజీ సింగ్**

నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా, ప్రజలతో ఉన్న అనుబంధం ఎన్నటికీ చెడిపోదు. నా తుది లక్ష్యం ప్రజలకు ఉపయోగపడే నాయకుడిగా నిలబడడమే" అని బాలాజీ సింగ్ స్పష్టం చేశారు. ప్రజల కోసం ఎంతదూరమైనా వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నానని, "కల్వకుర్తి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాను" అని మరోసారి స్పష్టంగా తెలియజేశారు.

**'కల్వకుర్తి ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటాను"**

ప్రజాస్వామ్యం పరిరక్షించాలనే లక్ష్యంతోనే నేను ముందుకు వస్తున్నాను. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను" అని బాలాజీ సింగ్ స్పష్టంగా తెలిపారు.

2028 ఎన్నికల బరిలో నిలుస్తారా? అని ప్రశ్నించగా %–% "పార్టీ ఏ బాధ్యత నైతే ఇస్తుందో, దానిని సమర్థంగా నిర్వహిస్తాను. ప్రజలకు మేలు చేసే బాధ్యతల్లో భాగమవ్వాలనే నా లక్ష్యం" అని సమాధానమిచ్చారు.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

(మొదటి తరువాయి)

పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్–2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది

## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఊపందుకుంటు న్నాయన్నారు.దహెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. .

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

(మొదటి తరువాయి)

వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## కులగణనలో పాల్గొనని వారు బీసీలపై ప్రేమనా..?

(మొదటి తరువాయి)

జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు.బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## లోపాలున్నాయి సరిచేయండి



(మొదటి తరువాయి)

మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

## తెలుగు పంచాంగం 12/2/2025, బుధవారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:14
**తిథి:**
పూర్ణిమ – ఫిబ్రవరి 11 సాయంత్రం 6:58 నుండి ఫిబ్రవరి 12 రాత్రి 7:30 వరకు
కృష్ణ పక్ష ప్రతిపద – ఫిబ్రవరి 12 రాత్రి 7:30 నుండి ఫిబ్రవరి 13 రాత్రి 8:54 వరకు
**నక్షత్రం:**
ఆశ్లేషా – ఫిబ్రవరి 11 సాయంత్రం 7:29 నుండి ఫిబ్రవరి 12 రాత్రి 9:03 వరకు
మఖ – ఫిబ్రవరి 12 రాత్రి 9:03 నుండి ఫిబ్రవరి 13 రాత్రి 11:12 వరకు
**శుభ సమయాలు:**
అమృతకాలం: ఉదయం 9:59 నుండి 11:37 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: మధ్యాహ్నం 12:25 నుండి 1:50 వరకు
యమగండం: ఉదయం 8:12 నుండి 9:37 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12:53 నుండి 1:39 వరకు, సాయంత్రం 4:41 నుండి 5:27 వరకు
వర్జ్యం: రాత్రి 9:15 నుండి 10:50 వరకు
**పండితుల సూచన:**
బుధవారం విష్ణు, గణపతి పూజలకు శ్రేయస్సును కలిగించే రోజు. శ్రీ మహావిష్ణువు లేదా శ్రీకృష్ణుని పూజ చేయడం మంచిది.

## రఘుపతిపేట దుందుభి వాగు పై వంతెన నిర్మాణం కోసం ఎంపీకి విజ్ఞప్తి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి–తెలకపల్లి ప్రధాన రహదారి రఘుపతిపేట దుందుభి వాగు పై గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి 50 కోట్ల రూపాయలు మంజూరు అయినప్పటికీ, పనులు కార్యరూపం దాల్చలేదు. ప్రజలు వర్షాకాలంలో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రఘుపతిపేట దుందుభి వాగు పై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల కురుమయ్య లేఖ రాశారు. మేకల కురుమయ్య లేఖలో, "వర్షాకాలంలో దుందుభి వాగు పై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక ఇప్పటికైనా స్పందించి రఘుపతిపేట దుందుభి వాగు పై వంతెన నిర్మించాలని" కోరారు.

## బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలపై సమీక్ష



**మహేశ్వరం, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న పనుల పురోగతి వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డీఈ యాదయ్య, జ్యోతి, వినీల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా, పురపాలక సౌకర్యాలు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు తదితర అంశాలను సమీక్షించి, వీటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, "ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కారం చూపాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఏ చిన్న అలస్యమైనా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించవచ్చు. అందువల్ల సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలి" అని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ అధికారుల నుంచి వివిధ అంశాలపై నివేదికలు తీసుకున్న ఆమె, సమస్యలను మరింత సమర్థంగా పరిష్కరించేందుకు తదుపరి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యతగా తీసుకోవాలి అని హితవు పలికారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రేరణా సదస్సు






**ఆమనగల్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్దంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు, టీమ్ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ మరియు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ రోజు ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరియు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మహేందర్ గురు పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ వ్యాప్తంగా 20కి పైగా స్కూల్స్ నుండి 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 1200 మంది విద్యార్థులందరికీ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్లు (ప్యాడ్స్ పెన్స్)



పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలి. పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫలితాలు రావడానికి ఉపాధ్యాయులు విలువైన సూచనలు అందించాలి" అని చెప్పారు. ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసి, ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం చేసినందుకు ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎం.ఇ.ఓ పాండు, తలకొండపల్లి ఎం.ఇ.ఓ చాంప్ల నాయక్, ట్రస్మా స్టేట్ అడ్వైజర్స్ టి. వెంకటయ్య, చుక్క అల్లాజీ గౌడ్, ఎ. నిరంజన్, ఆమనగల్ ట్రస్మా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ట్రెజరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్, సుదీర్ రెడ్డి, శేఖర్, వెంకటేష్, తిరుమలేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సువర్ణ గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, చంటి, మల్లేష్, బిజ్జు, రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అభినవ్ రెడ్డి, రాజశేఖర్, కొండల్ రెడ్డి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ టిడిపి నాయకుడిని పరామర్శించిన బక్కని



**తూప్రాన్, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తూప్రాన్ టిడిపి టౌన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాడూర్ బాలనర్సింహ కాలు, చేయి పనిచేయక అనారోగ్యానికి గురియవడంతో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ తాడూర్ బాలనర్సింహ ఇంటికి వెళ్లి పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్, పార్లమెంట్ ఆడహాక్ కమిటీ నాయకులు అశోక్ గుప్తా, జనార్దన్ ముదిరాజ్, బాయి కాడినర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు దేవాలయ ప్రధాన అర్చకుని పై దాడిని ఖండించిన బీజేపీ నేత తల్లోజు ఆచారి




**మొయినాబాద్, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిలుకూరు దేవాలయం ప్రధానార్చకులు శ్రీ రంగరాజన్‌పై జరిగిన హత్యాయత్నాన్ని బీజేపీ జాతీయ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి తీవ్రంగా ఖండించారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "ఆయనపై దాడి చేసిన వారిపై లోతైన దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ హిందూ దేవాలయాల పరిరక్షణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆయనపై దాడి క్షమించరానిది" అని అన్నారు. రామరాజ్యం పేరుతో వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొంతమంది రాక్షసంగా వ్యవహరించడం తగదు. ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేదే లేదన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్య అవసర సరుకులు అందచేసిన ఎర్రోళ్ల రాఘవేందర్



**కడ్తాల్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పాషా బాయ్ కుటుంబాన్ని ఈ రోజు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ పరామర్శించి, వారి బాగోగులు తెలుసుకుని, వారిలో మనోధైర్యాన్ని నింపి ఏ ఆపద వచ్చినా మేముంటామని చెప్పి, 50 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివేరు మాధవులు, ఎర్రోళ్ల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కేశని బుచ్చయ్య, మూడ యాదగిరి, చెన్నమోని కృష్ణ, ఇమ్రాన్ బాబా, క్యామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన సభావత్ శ్రీనివాస్ నాయక్ దంపతులు



**ఢిల్లీ, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ మరియు ఆయన సతీమణి సభావత్ విజయ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులయ్యామని, బీజేపీ కుటుంబంలో భాగస్వాములు కావాలనే కోరికతో నరేంద్ర మోదీని కలిశారు. కష్టపడి పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని ప్రోత్సహిస్తూ, వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. మాజీ ఎంపి సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**-ఖబడ్దార్ హిందుత్వంపై ఎవరు దాడిచేసిన సహించం**

**-శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి**



**మహేశ్వరం,ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ..శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి స్పందన.. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను...వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న శ్రీ రంగరాజన్ గారు.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. భారతీయ జనతాపార్టీ శ్రీ రంగరాజన్ గారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది మనవిచేస్తున్నాను .... అని నారోజు కుమారస్వామి చారి అభిప్రాయం తెలియజేశారు.

## డీఎస్సీ 2024 రిక్రూట్మెంట్ అక్రమాలపై ఆందోళన




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డీఎస్సీ 2024 రిక్రూట్మెంట్‌లో అక్రమ నియామకాలు జరిగాయనే ఆరోపణలపై తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం, ఆదివాసీ విద్యార్థి సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రధాన

**డిమాండ్లు:**

**జిల్లా డీఈఓ ప్రణీతపై చర్యలు:** డీఎస్సీ 2024 రిక్రూట్మెంట్‌లో అక్రమ నియామకాలు జరిగినందుకు డీఈఓ ప్రణీతను సస్పెండ్ చేయాలని డిమాండ్.

ఫేక్ సర్టిఫికెట్స్‌తో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను తొలగింపు: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రివెరిఫికేషన్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరగాలని, నకిలీ బోనాఫైడ్ ఇచ్చిన ఉట్నూర్ సన్ సైన్ స్కూల్ ప్రిన్సిపల్ షబీర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్.

సర్టిఫికెట్స్ పరిశీలనలో ఆలస్యం చేసిన అధికారులపై చర్యలు: ఎన్సీఆర్టీ గుర్తింపు లేని కాలేజీల ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందిన పీఈటీ, పీడీలను తొలగించాలని డిమాండ్.

ప్రభుత్వ ఇంటలిజెన్స్ విభాగం నివేదిక ఆధారంగా ఫేక్ సర్టిఫికెట్స్‌తో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను గుర్తించడం జరిగింది.

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులపై దాడి ఘటన పై టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఖండన



**చిలుకూరు, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల దాడికి గురైన చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్‌ను ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్. లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితికి ఈ దాడి సంఘటన నిలువెత్తు నిదర్శనంగా ఉంది. దాడి చేసిన వారు ఏ ముసుగులో ఉన్నా, ఏ ఎజెండాతో ఇలాంటి దారుణానికి ఒడిగట్టినా, వారిని ఉక్కుపాదంతో అణచివేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. భగవంతుని సేవలో నిమగ్నమైన రంగరాజన్ కుటుంబ సభ్యులకు ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
చిలుకూరు బాలాజీకి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు ఉన్నారని, స్వామివారి సేవలో నిమగ్నమైన కుటుంబాన్ని అవమానించడం అంటే అది దేవుడినే అవమానించినట్టేనని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని లక్ష్మీ నివాస్ డిమాండ్ చేశారు. రంగరాజన్ కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లెళ్ల మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి శ్రద్ధాంజలి




**కురవి,ఫిబ్రవరి 11 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కురవి మండల నల్లెళ్ల గ్రామానికి మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు.... చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రతాప్ , బిచ్చమయ్య, ఖాజా,షేక్ ముస్తఫా, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి , సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు . సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సుధాకర్ రెడ్డి మానుకోట జిల్లా నల్లెళ్ల ప్రజలకు ఎంతో సుపరిచితుడు అయిన గ్రామానికి చేసిన సేవలు మరువలేని, నిరంతరం గ్రామాభివృద్ధి కి కృషి చేశారని తెలుపుతూ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## బిజెపి గెలుపే లక్ష్యంలో పనిచేయాలి

**- తాండ్ర రవీందర్**



**ఇబ్రహీపట్నం,ఫిబ్రవరి 11( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
స్థానిక సంస్థల సమరానికి రాజకీయ పార్టీ లు అస్త్రశాస్త్రాలు పదును పెడుతున్నాయి . ప్రధానంగా గ్రామస్థాయి నేతలు రెట్టించిన ఉత్సాహంతో పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు . యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . రాష్ట్ర నాయకులు మర్రిపల్లి అంజయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు సమితిగా పని చేయాలని అన్నారు . బీజేపీ మండల అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ... త్వరలో జరిగే స్థానిక ఎన్నికల దృష్ట్యా ఈ నెల 14 న విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి , బీజేపీ నేతలు నాగిని యాదయ్య , గొల్లపల్లి జంగయ్య గౌడ్ , పగడాల శ్రీశైలం,పుప్పాల శాంతి కుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు నరేందర్ గౌడ్, వన్నవడా రవీందర్ రెడ్డి, నీలం రమేష్, పల్లపు నరేష్ పత్తి రాజు, బొడ్డు భాషయ్య పెద్దులు, గణేష్, గడల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఎల్లికట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని వినతి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేసి, కొత్త పంచాయతీ కార్యదర్శిని నియమించాలని మంగళవారం కొంతమంది గ్రామ యువకులు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకట్ రాములకు వినతి పత్రాన్ని అందజేశారు. యువకులు మాట్లాడుతుంటే, "గ్రామంలో స్థానికంగా ఉన్న మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి భార్య భర్తలు అవడంతో, గ్రామం అభివృద్ధి కాలేదని, కార్యదర్శి చేసే ప్రతీ పని ఆమె భర్త చేస్తున్న తీరు పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గ్రామంలో కార్యదర్శిగా 6 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నందున, వెంటనే స్పందించి నూతన పంచాయతీ కార్యదర్శిని నియమించాలని" కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో లింగమయ్య, భీమయ్య, కేశవులు, పాండు, తిరుపతయ్య, రవి, కృష్ణయ్య, రామకృష్ణ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**-ఎంపీడీవో వెంకటరాములు**



**కల్వకుర్తి ఫిబ్రవరి 11( నీలగిరి ఎక్స్ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలో రాష్ట్రంలో రానున్న ఎంపిటిసి జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించామని ఎంపీడీవో వెంకటరాములు పేర్కొన్నారు కల్వకుర్తి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై పోలింగ్ కేంద్రాల వివరాలు అతికించామని పేర్కొన్నారు పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో తెలుపాలని ఆయన పేర్కొన్నారు

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**ఇబ్రహీపట్నం ఫిబ్రవరి 11( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కద్బుల్లాపూర్ గ్రామం లో శ్రీ భూనిళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 14 వ వార్షిక బ్రమోత్సవాలు , మరియు భూనిళా సమేత శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వైభవంగా దేవాలయ కమిటీ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి అనుగ్రంతో ఇబ్రహీపట్నం నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారి కోరుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భక్తుల పాల్గొన్నారు

## గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకొన్న మాజీ మంత్రి



**ఖిల్లా ఘనపూర్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఖిల్లా ఘనపూర్ మండలం గట్టుకాడిపల్లి శ్రీ లక్ష్మీ అల్మెర్ మంగ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతములో గట్టుకాడిపల్లి దేవస్థానం,గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశామని ఈ దేవస్థానం దినదిన అభివృద్ధి జరుగుతుందని రాబోవు కాలంలో అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నిరంజన్ రెడ్డిని ఆహ్వానించి స్వామి వారి పట్టు వస్త్రంతో సన్మానించారు. గౌరవ నిరంజన్ రెడ్డివెంట లక్ష్మమారెడ్డి, రాళ్ళ.కృష్ణయ్య, సామ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం

**"మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నిన్నటి నుండి, భారతదేశంలో రక్త అవసరాలకు "104" ప్రత్యేక నంబర్ కానుంది." " Blood_On_Call అనేది సేవ పేరు. ఈ నంబర్‌కు కాల్ చేసిన తర్వాత, 40 కిలోమీటర్ల పరిధిలో, నాలుగు గంటల్లోపు, రక్తం డెలివరీ అవుతుంది.. బాటిల్ కు రూ.450/- మరియు రవాణాకు రూ.100/-. దయచేసి ఈ సందేశాన్ని మీరు సంప్రదించిన ఇతర స్నేహితులు, బంధువులు మరియు సమూహాలకు ఫార్వార్డ్ చేయండి.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## -జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి,ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, భరోసా శాఖ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహం, చేసుకున్న ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి హెచ్చరించారు

బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (%వీజూజ%)" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు.

"చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్" అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాళ్ళ వివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన అలాంటి వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా కూడా పిల్లల్ని దత్తత తీసుకోవచని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, %ణఔ%,సుధారాణి. స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, షీ టీం ఎస్సై, అంజద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, డీసీపీవో, రాంబాబు, భరోసా కోఆర్డినేటర్, శిరీష, సఖి కేంద్రం. భరోసా కేంద్రం డిసిపి యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# నాగర్ కర్నూలులో అక్రమ మైనింగ్ పై ఎస్పీ గైక్వాడ్ హెచ్చరిక




**నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూలు జిల్లాలో అక్రమ మైనింగ్ పై ప్రత్యేక రివ్యూ మీటింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, "ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ మైనింగ్, ఇసుక దందా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, డీఎస్పీ సత్యనారాయణ తోటి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేశారని తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాలను అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి సీజ్ చేసి వేలం వేస్తామని, టాస్క్ ఫోర్స్ విభాగం మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ తో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. జిల్లా నిఘా విభాగం ద్వారా కూడా వివరాలు సేకరించి వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటామని, ఇసుక, మైనింగ్ అక్రమ చేసేవారికి ఎస్పీ గైక్వాడ్ హెచ్చరిక జారీ చేశారు. సోమవారం జరిగిన రివ్యూ మీటింగ్‌లో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని డీఎస్పీ సత్యనారాయణ స్థాయి అధికారి సమక్షంలో ఏర్పాటు చేశారు.

ఈ టాస్క్ ఫోర్స్ విభాగంలో ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, పది మంది పోలీస్ సిబ్బంది ఉంటారని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్, ఇసుక రవాణా జరిగితే వారిపై అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద, గవర్నమెంట్ ప్రాపర్టీ తెఫ్ట్ మరియు గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసి వేలం వేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ఇతర విభాగాలతో సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా మరియు మైనింగ్ పై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని ఎస్పీ తెలిపారు. వంగూరు, ఉప్పునుంతల, తెలకపల్లి, తాడూరు, కల్వకుర్తి, వెల్దండ, అచ్చంపేట, నాగర్ కర్నూల్ మండలాలలో ఉన్న పోలీస్ అధికారులు ఇతర విభాగాలతో సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా మరియు మైనింగ్ పై పర్యవేక్షణ చేయాలని, అనుమతులు లేకుండా ఎలాంటి ఇసుక రవాణా జరుగితే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు.

## ఆయన ఆశయాలను నరేంద్ర మోడీ అమలుపరిచాడు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ



**వనపర్తి, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను నేడు నరేంద్ర మోడీ నెరవేర్చాడని పండిత్ వర్ధంతి సందర్భంగా మంగళవారం వనపర్తి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకాత్మ మనవతావాదాన్ని ప్రవచించి అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ముస్లిం సంతుష్టి కరుణ హిందూ ధర్మ వ్యతిరేక విధానాలకు నిరసనగా 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ ఏర్పాటు చేయడం జరిగిందని తదనంతరం జనతా పార్టీ, భారతీయ జనతా పార్టీగా నేడు దేశంలో 21 రాష్ట్రాలలో బిజెపి బిజెపి అధికారంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో 3 వ పర్యాయం కేంద్రంలో అధికారం చేపట్టి పండిత్ దీన్దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన పాలనతో 25 కోట్ల గ్రామీణ ప్రజలను బిపిఎల్ నుండి బయటకు తీసుకు రాగలిగారని జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేయాలన్న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దీన్ దయల్ ఉపాధ్యాయల అభిష్టాన్ని ప్రధానమంత్రి నేడు పూర్తి చేశాడని ఆయన అన్నారు.

# కంటి చూపు సరిగా ఉన్నప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తారు

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
విద్యార్థులకు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే చదువుపై చక్కగా దృష్టి కేంద్రీకరించగలరని, అందుకోసమే జిల్లాలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలంటే, కంటి చూపు ఎంతో కీలకమని అన్నారు. కంటిచూపు సరిగా లేకపోతే చదువుపై దృష్టి కేంద్రీకరించచక, పరీక్షల్లో రాణించలేక పోవడం జరుగుతుందన్నారు. అందుకే, జిల్లాలోని, 300 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 30 వేలకు పైగా మంది విద్యార్థులకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో దాదాపు 2వేల మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన్నట్లు చెప్పారు. అలా సమస్యలు గుర్తించిన వారిలో 946 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.లి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కంటిచూపు సరిగా ఉన్నప్పుడే బాగా చదవగలరని భావించిన కలెక్టర్ తన నిధుల నుంచి ప్రత్యేకంగా విద్యార్థుల కోసం ఉచితంగా కళ్లద్దాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షల్లో బాగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, బాలుర పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిజాముద్దీన్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని మాచర్ల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాముద్దీన్ ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మేకల పాండు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకోని వ్యక్తి మృతి..

## సోలిపూర్ గ్రామ శివారులో ఘటన..



**షాద్ నగర్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సోలిపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. షాద్ నగర్ స్టేషన్ మాస్టర్ రాహుల్ కుమార్ ఫిర్యాదు మేరకు షాద్ నగర్ పట్టణ భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ ఖాసిం కుమారుడు గౌస్ పాషా (45) గా గుర్తించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు..రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. మృతదేహాన్ని షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# బీసీలకు ప్రభుత్వం ప్రత్యేక పాధాన్యత ఇవ్వాలి

-బీసీ మహాసభ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారబోయిన సదానంద యాదవ్ తో మర్యాదపూర్వక భేటీ
-భేటీ సందర్భంగా శాలువాతో సన్మానించి, బీసీ మహా సభ డైరీ అందజేత
-ముదిరాజ్ సంఘ తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్



**షాద్ నగర్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈరోజు లింగంపల్లిలో బీసీ మహాసభ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారబోయిన సదానంద యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బీసీ మహాసభ డైరీ శాలువా బొకేతో రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు, రిపోర్టర్ నీరటి శివ ముదిరాజ్ నర్సింలు గౌడ్ అజయ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో, సదానంద యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వారికి రిజర్వేషన్ కల్పన మరియు విద్యా ఉద్యోగ రాజకీయ అన్ని రంగాలలో చేయూత అందించాలని బీసీల సంక్షేమ కోసం త్వరలో, బీసీ మహాసభ జాతీయ నాయకులు మెట్టుకాడి శ్రీనివాస్ గారితో మాట్లాడి బీసీ మహాసభ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.

# హరిభూషణ్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీవర్ధన్ రెడ్డి, బండారు రమేష్, అందే బాబయ్య



**నాగర్ కర్నూలు, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల శాస్త్ర హై స్కూల్ దుర్ఘటనలో నీరజ్ మరణించిన విషయం తెలిసిందే. గత వారం నుంచి బిజెపి పట్టణాధ్యక్షులు కొరమోని హరిభూషణ్ కుటుంబానికి బిజెపి మద్దతుగా నిలిచారు. ఈ రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారు రమేష్, అందే బాబయ్య భూషణ్ కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం నింపారు. వారితో పాటు శేరి విష్ణువర్ధన్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, జె. నర్సింహ, శ్రీనివాస్ చారి, మల్చలం రాము, రఘు గౌడ్, నర్సింహ, శ్యామ్ సుందర్, అడ్వకేట్, గట్టొజు విజయ్ కుమార్, శివ కుమార్, విజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కేసుకు సంబంధించిన పురోగతిని చర్చించారు.
నీరజ్ విషయంలో శాస్త్ర స్కూల్ యాజమాన్యం వహించిన నిర్లక్ష్య వైఖరిపై పోలీసులు దర్యాప్తు చేపట్టాలని శ్రీవర్ధన్ రెడ్డి స్థానిక సీఐ, ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడారు. వారు కూడా భూషణ్ కుటుంబానికి న్యాయం చేస్తామని స్పందించారు. చిన్న వయసులో నీరజ్ కు ఇలా జరగడం భూషణ్ కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబానికి బిజెపి ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఠాకూర్ బాలాజీ సింగ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పారుశపాకుల శేఖర్




**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుశపాకుల శేఖర్ ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనార్టీ, బీసీలకు అండగా ఉండి,అందరిని ఆప్యాయంగా అన్న, తమ్ముడు, అక్క, అమ్మ అని పిలిచే కల్వకుర్తి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా ఆర్థిక స్వావలంబన పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

– కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించాలని, తదనుగుణంగానే ప్రభుత్వం మహిళా భాగస్వామ్యంతో అనేక పనులు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసే కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు
ఈ సందర్భంగా 34 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు35 మంది ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న జయంతో ముందుకెళుతుందని చెప్పారుమహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని. ఇందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు డ్రస్సులను కుట్టే పనులను మహిళలకు అప్పజెప్పడం బస్సులలో ఉచిత ప్రయాణం చేపట్టడం మహిళా సంఘాల మహిళల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయడం వరి ధాన్యం కొనుగోలులో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటులో మహిళలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంఎస్సీ కాలనీలో బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన సిసి రోడ్ల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు, బీట్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేపట్టారు ఈ సందర్భంగా మ్మెల్యే మానాజీపేట గ్రామంలో మానాజి పేట గ్రామం నుంచి ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి సి ఆర్ ఆర్ నిధుల నుంచి మంజూరైన రెండు కోట్ల రూపాయల పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు మానాజి పేట గ్రామం నుంచి శాపూర్ గ్రామానికి సి ఆర్ఆర్ నిధుల నుంచి 1 కోటి యాభై లక్షలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మానజిపేట గ్రామంలోని %ాజ% కాలనీలో సీఆర్ ఎస్సిపి ఎనర్జీ నిధుల నుంచి20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు మల్కాపురం గ్రామంలో సి ఆర్ ఆర్ , ఎస్సిపి నిధుల నుంచి 7,50,000 రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు షాపూర్ గ్రామంలో సి ఆర్ ఆర్ ఎస్ సి పి 45 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీల నిర్మాణానికి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు పర్వతాపురం గ్రామంలో సి ఆర్ ఆర్ సి ఆర్ ఆర్ నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మామిడి మాడ గ్రామంలో సి ఆర్ ఆర్, ఎస్సిపి , ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలకు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు సల్కేలాపురం గ్రామం నుంచి నాగర్ కర్నూల్ శివారు గౌరారం వెళ్లే బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలతో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడు మేఘారెడ్డి గార శంకుస్థాపన చేశారు సి అర్ పి నిధులు రెండు కోట్లతో సల్కేలాపురం నుంచి చేగుట్ట బీట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు సల్కేలాపురం గ్రామంలో సి ఆర్ ఆర్ ఎస్సిపి నిధులు పదిహేను లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ లకు శంకుస్థాపనలు చేశారు అప్పారెడ్డి పల్లి గ్రామంలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి అప్పారెడ్డిపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి సి ఆర్ ఆర్ నిధులు 85 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు అప్పారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి సీర్ సీపీ , ఎంజిఎన్ఆర్ నిధులు 15 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు మల్కుమియన్ పల్లి గ్రామంలో సి బి ఎఫ్ నిధులు 5 లక్షలతో నిర్మించే మహిళా సంఘ భవన నిర్మాణానికి, సి ఆర్ ఎఫ్ నిధులు 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల అభివృద్ధిని ఏ కోశానా పట్టించుకోలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలోని ఎస్సీ కాలనీలా అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మానాజీపేట మాజీ సర్పంచ్ సతీష్, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# హాజీ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిండికేట్, శిల్పారామం కాలనీలకు త్వరలో మిషన్ భగీరథ నీరు

-మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం సుదర్శన్, మిషన్ భగీరథ ఏఈ వెల్లడి
-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కాలనీవాసుల ప్రత్యేక ధన్యవాదాలు
-నూతన గృహ నిర్మాణ యజమానులు 2,3 ఫీట్ల సెట్ బ్యాక్ తీసుకొని గృహాలను నిర్మించుకోండి
-పంచాయతీ సెక్రటరీ హనుమంత్ రెడ్డి



**షాద్ నగర్, ఫిబ్రవరి 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న హాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిండికేట్ మరియు శిల్పారామం కాలనీలకు నీటి సమస్య తీరనుండడంతో కానీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, నీటి సమస్య తీర్చడానికి పట్టుబట్టి అధికారులతో సంప్రదింపులు జరిపి తమ కాలనీకి సమస్య పరిష్కారంలో భాగంగా అధికారులను పంపించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. షాద్నగర్ మున్సిపాలిటీ పట్టణ శివారులో భాగంగా కనిపిస్తున్న కాలనీ లైనప్పటికీ, హాజిపల్లి గ్రామపంచాయతీలో ఉండడం వలన ఎవరు సరిగ్గా పట్టించుకోకపోవడంతో హాజిపల్లి గ్రామ శివారులోని ఆయా కాలనీలలో నీటి ఇబ్బంది ఏర్పడడం చూసి హాజిపల్లి గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం సుదర్శన్ పలుమార్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి నీటి సమస్యలు తీర్చడానికి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి, సంప్రదింపులు జరుపగా, మిషన్ భగీరథ అధికారులు స్పందించి సిండికేట్ కాలనీ శిల్పారామం కాలనీలను సందర్శించి నీటి ఏర్పాటుకు కావలసిన వసతులను సమీక్షించి పరీక్షించి కాలనీలకు దగ్గరగా ఉన్నటువంటి మిషన్ భగీరథ పైపుల నుండి ఒక వారం పది రోజులలో ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్పంచ్ సింగారం సుదర్శన్ మాట్లాడుతూ గతంలో ఎవరు ఈ కాలనీలను పట్టించుకోలేదని, కాలనీవాసులు కూడా పలుమార్లు షాద్నగర్ మున్సిపాలిటీలో కలపాలని వేడుకున్న గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకై ఆ కాలనీలను హాజీపల్లి గ్రామపంచాయతీ లోనే ఉంచామని, ఇకనుండి కాలనీవాసులు బాధపడవలసిన అవసరం లేదని కాలనీకి కచ్చితంగా వారం పది రోజుల్లో మిషన్ భగీరథ నీటిని తీసుకొచ్చి ప్రతి ఇంటికి సప్లై చేస్తామని అన్నారు. అలాగే పంచాయతీ సెక్రెటరీ హనుమంతు రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడుతున్న కాలనీ కాబట్టి ఇంతకుముందే నూతనంగా ఇల్లు నిర్మించుకున్న కొంతమంది గ్రామపంచాయతీ పర్మిషన్లు తీసుకున్నారని, ఆ పర్మిషన్లు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోవాల్సి ఉందని, ఇకముందు ఇండ్లు నిర్మించే ఇంటి యజమానులైన లేదా బిల్డర్లైన ఇంటి నిర్మాణం కోసం ముగ్గు వేసేటప్పుడే గ్రామపంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకోవాలని, పర్మిషన్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్ల విస్తరణకై ఇంటి యజమానులు కూడా సహకరించి ఒక రెండు మూడు ఫీట్లు అదనంగా సెట్ బ్యాక్ చేసుకుని గృహ నిర్మాణాలు చేపట్టుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు కాలనీలను సందర్శించిన మిషన్ భగీరథ ఏఈ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నీటి సరఫరా విషయంలో కచ్చితంగా ఉన్నాడని, దీనికి సంబంధించి ఆయన పలుమార్లు మాకు ఫోన్ చేశాడని, కచ్చితంగా వారం పది రోజులలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లాని ఏర్పాటు చేసి ఆయా కాలనీలో వాసులకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలకు నీటి ఎద్దడి తీరనున్నందున, నీటి సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి.



**మహబూబాబాద్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఢిల్లీలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి అయిన ఫిబ్రవరి 15 నాడు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా మరియు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించేలా జీవో విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని కిషన్ రెడ్డి కి మనవి చేసిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్ , ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డా కళ్యాణ్ , ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రవి నాయక్ ,రాష్ట్ర నాయకులు శ్రీ రితేష్ రాథోడ్ ,సభావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.